# ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్లకు దోచిపెట్టడమే అభివృద్ధా.....మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్..

### నేటి యువతకు భగత్ సింగ్ దేశ భక్తి ఆదర్శం కావాలి- ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చెయ్యండి.

### పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వండి మాటలు వద్దు పని చెయ్యండి.- పేద ప్రజలకు అండగా ఎర్ర జెండా నిరంతర పోరాటల తోనే ఫలితాలు.





**చీరాల,పెన్ పవర్,మార్చ్ 24**

ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్లకు దోచి పెట్టడమే దేశభివృద్ధా అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ అన్నారు. సోమవారం చీరాల అయోధ్య నగర్లో భారత్ కమ్యూనిస్టు పార్టీ పిలుపు మేరకు నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై ప్రచార జాత కార్యక్రమం నిర్వహించారు. ముందుగా భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా సీపీఐ సీనియర్ నాయకులు పృథ్వీ కోట సుబ్బారావు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించగా సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి చిరుమల ప్రకాష్ సభకు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జల్లి విల్సన్,బాపట్ల జిల్లా సీపీఐ కార్యదర్శి తన్నీరు సింగరకొండ, ఏఐటీయూసీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్,మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రధాని అయ్యాక ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో పేదలను మరింత పేదరికంలోకి నెడుతున్నారని దేశ సంపదను కార్పొరేట్లకు దోచి పెడుతున్నారని అన్నారు. నల్లధనం వెలికి తీసి పేదలకు పంచి పెడతానని,500, 1000 రూపాయల నోట్లను అర్థరాత్రి నుంచి రద్దు చేసి సామాన్య ప్రజలు, చిన్న వ్యాపారస్తులు, రైతులు తీవ్రంగా నష్టపోయేల చేశారని అన్నారు. కార్మిక హక్కులను కాలరాసేల కార్మిక చట్టాలలో మార్పులు తెచ్చి కార్మికుల కంటే కార్పొరేట్ కంపెనీలకు ఎక్కువ లబ్ధి చేకూర్చేలా చట్టాలు చేసి కార్మికులను ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. వ్యవసాయ ఉత్పత్తి మార్కెట్ కమిటీ మోడల్‌ను మారుస్తూ, రైతులకు కార్పొరేట్ సంస్థల ఆధీనంగా పెట్టేలా చట్టాలు చేసి రైతుల పోరాటంతో ఖంగు తిని వ్యవసాయ చట్టాలను రద్దు చేసారని మోడీ అధికారం చేపట్టిన నాటి నుంచి కార్మిక రైతు వ్యతిరేక పాలన అందిస్తున్నారని అన్నారు. పన్ను సరళీకరణ పేరుతో కొత్త విధానం తీసుకొచ్చి చిన్న వ్యాపారాలు, మధ్య తరగతి ప్రజలు భారం ఎదుర్కొనెల చట్టాలు రూపొందించారని పార్లమెంట్ లో 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారుస్తానని ప్రగల్భాలు పలికి ప్రజలు ఓటు తో కొట్టేసరికి చతికిల పడ్డారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చి అభివృద్ధి చెందిన భారత దేశాన్ని నిర్మించాలని కుల మతాల వైషమ్యాలు రెచ్చగొట్టే విధానాలు మానుకోవాలని అన్నారు.

**కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి..:** సూపర్ సిక్స్ పథకాలతో సువర్ణంధ్ర ప్రదేశ్ నిర్మాణం చేస్తానని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇళ్ళ స్థలాలు మంజూరు చెయ్యాలని అన్నారు. చీరాల నియోజకవర్గంలో భారత కమ్యునిస్టు పార్టీ పిలుపుమేరకు షుమారు 700 పైచిలుకు నివేశాన స్థలాల కోసం పేదలు వినతి పత్రాలు సమర్పించారని ప్రభుత్వం నేటికీ ఎటువంటి చర్యలు ప్రారంభించలేదని అన్నారు. పేదరికం నిర్మూలన జరగాలంటే బడ్జెట్ లోని అంకెలు పేపర్లపై కాకుండా పేదలకు చేరాలని బడ్జెట్ ప్రసంగాలలో వేల కోట్లు పేదలకు ఖర్చు పెడుతున్నామని చెప్పే ప్రభుత్వ పెద్దలు పేదలకు అందుతున్నాయా లేదా విచారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ చీరాల నియోజక వర్గ కార్యదర్శి చిరుమల ప్రకాష్,దళిత హక్కుల పోరాట సమితి బాపట్ల జిల్లా కార్యదర్శి పులిపాటి వీరయ్య,బీసీ ఫెడరేషన్ నాయకులు ఊటుకూరి వేంకటేశ్వర్లు,మణి బాబు,వేటపాలెం సీపీఐ మండల కార్యదర్శి వేంకటేశ్వర రెడ్డి,వేటపాలెం సీనియర్ నాయకులు కృష్ణ రెడ్డి, అచ్యుతుని బాబూరావు, పొదిలి శ్రీమన్నారాయణ కోలా వీరాంజనేయులు,గడ్డం దుర్గాప్రసాద్,కంభం శివయ్య, గడ్డం పున్నారావు,పృథ్వీ కోట సుబ్బారావు,నాగరాజు,కోలా సాయి, గడ్డం ప్రభాకర్ రావు, గుత్తి గిరిజాపతి,షేక్ కాలేష్,తదితరులు పాల్గొన్నారు.

## మన వార్డు మన ఎమ్మెల్యే నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు






**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 24:**

బాపట్ల పట్టణం రైలుపేట 5వ వార్డులో కాలి నడకన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పర్యటించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి వివిధ సమస్యలు తెలియజేశారు తక్షణమే సమస్యల పరిష్కారం కొరకు తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు మందపాటి ఆంధ్రేయ పల్లం సరోజిని రాణి మరియు వివిద అధికారులు, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలకు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన 20 కాంగ్రెస్ కుటుంబ







**వేటపాలెం,పెన్ పవర్,మార్చ్ 24**

పల్లపోలు శ్రీనివాసరావు, కొత్త నాగు,ఆవుల అశోక్, ఆధ్వర్యంలో వేటపాలెం టౌన్ గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు 20 కుటుంబాలు సోమవారం చీరాల క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యని మర్యాదపూర్వకంగా కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు వారిని ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. అచ్చం శెట్టి భానుమూర్తి మాజీ సర్పంచ్ , పి సత్యం, దుర్గారావు గంట సురేష్ , శంకర్, సాయిని లక్ష్మీనారాయణ, నాగార్జున, ఉమామహేశ్వరరావు, మస్తాన్ , సాయి , సుబ్బారావు ,ఫణి బాబు మరియు తదితరులు.

# ఎమ్మెల్సీ కోడ్ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోండి

### అడ్వకేట్ సిహెచ్ వెంకటేశ్వరరావు






**పెన్ పవర్ కారంపూడి మార్చి 24**

పల్నాడు జిల్లా కారంపూడి మండలం చిన్నగార్లపాడు గ్రామ పంచాయితీ లో కోడ్ వుండగా చర్చి నాగుల ఎల్లమ్మ గుడి రోడ్డు మీదగా వెళ్ళు దేరంగుల అంకరావు గారి కొట్టం (గొద్దులా సవిడి ) ఎదురుగా గత 40 సంవత్సరాల పైగా వున్న గుంతల చెరువు నీటిని . చెట్టులను . దిబ్బలను తొలిగించి మట్టిని తోలించారు . దేరంగుల రాములు ఇంటి వెనక రోడ్డు నుంచి చల్లా నరసింహారావ్ ఇంటి వరుకు వున్న రోడ్డు ను 16/02/2025 న క్రేన్ ద్వారా బండాలను మెట్టుల ను తొలిగించి మట్టి ని వీది స్తంబబాలను రోడ్డుకు అటు వైపు ఇటు వైపు రోడ్డుకు అడ్డంగా మట్టి దిబ్బలను స్తంబబాలను పీకించిన చెట్టులను కంపాలను కాలవ నీటిని రోడ్డు మీదకు వచ్చే విదంగా చేసి మూగ జీవాలకు మరియు మనుషులకు వెళ్ళు మార్గం లేకుండా ఇబ్బందికి గురి చేశారు .మాకు శ్రీ యూత గురజాల కోర్టు వారు ఆర్డర్ వున్న బత్తుల కోటేశ్వరి చర్చి నుంచి వెళు ళ్ళటకు వీళ్ళు లేదు అని గోడ దిమ్మెలు మరియు మట్టి దిబ్బ లని నడిచే మార్గాని మూసి వేయటానికి అని పని ముట్టలు రోడ్డుకు అడ్డంగా వేశారు . అదే విషయం కారంపూడి పోలీస్ స్టేషన్ కు వెళ్ళి మా క్లయింట్స్ పై పిర్యాదు చేసి అనేక రకాలుగా ఇబ్బందికి గురిచేసింది . కారంపూడి పోలీస్ స్టేషన్ %గారికి శ్రీ యుత కోర్టు వారు ఇచ్చేన ఆర్డర్ ను చూపించి ఒక్క జిరాక్స్ కాపీ ఇచ్చి మా క్లయింట్స్ ను %ఐ।% గారు బత్తుల కోటేశ్వరి కి మరియు వారి అమ్మ గారైన బత్తుల మంగమ్మ మరియు వారి అన్న బత్తుల దాసు ను పిలిప్పించి ఆ బాట గురించి చెప్పుతె పోలీస్ స్టేషన్ లో బాట ఇస్తాం అని %ఐ।% గారి ముందు ఒప్పుకోని మరలా మా క్లయింట్స్ ను పలు రకాలుగా ఆ బాట కు అడ్డం గా మట్టి దిబ్బలను పిచ్చి చెట్టులను పారే కాలవనీరు ను నదీ రోడ్డు మీదాకు వచ్చే విదంగా పలు రకాలుగా ఇబ్బంది పెడతుంది . గురజాల కోర్టు వారు %ంఐ శ్రీం 133/2024 ।శ్రీఅప్పుఉ।ంశ్రీ% ఆర్డర్ ఇచ్చియున్నారు. %ఖఉ్పు% కోడ్ ను ఉల్లంగించి మంచి గా వుండే రోడ్డును పడుచేస్తూ నడిచే వారికి మూగ జీవాలకు ఇబ్బంది కలిగించారు . మా కంప్లయింట్ దారులు ఎనో సంవత్సరాల గా చెట్టులు కాలవ నీరు చెరువు ను గుంతలను బాగుచెయ్యమని చెప్పిన పట్టించుకోలేదు . గత ప్రభుత్వం %ఖఐష్ట్రుఆ% గ్రామ సర్పంచ్ గారు ఆ పడుపడిన కాళీ స్తలం ను రోడ్డును వేయటకు మరియు బాగుచెయ్యటానికి ముందుకు రాగా ఇప్పుడు %ఖఉ్పు% కోడ్ ను అతిక్రమించినవారు ఆ రోజు ఆపివేశారు . కనుక మా యందు దయావుంచి %ఖఉ్పు% కోడ్ ను ఉల్లంగిన్చిన వారి పై మరియు ఆ బాట లో నడిచేవారికి మూగజీవాలకు మరియు వాహనాల రాకపోకలకు చర్చి కి మరియు నాగుల ఎల్లమ్మ గుడి కి వచ్చే వారికి పోయేవారికి పళ్ళు ఇబ్బంది కి గురి చేస్తునా వారిపై తగు చర్యలు తీసుకోని మాకు నాయ్యం చెయ్యగలరు అని పి ఆర్ డి కసిన్యా నాయక్ కు అర్జీ అందజేశాము.

### బాపట్ల పట్టణం పాత బస్టాండ్ సర్కిల్ వద్ద వాహన తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించిన, పట్టణ సిఐ రాంబాబు.





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 24:**

పట్టణంలో జరుగుతున్న వాహన తనిఖీలో భాగంగా వాహనానికి సంబంధించిన తగు పత్రాలను పరిశీలించారు. అనంతరం హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వారిని మందలించారు ఫిబ్రవరి మాసం నుంచి హెల్మెట్ పై ఎన్నో రకాల అవగాహన సదస్సు కార్యక్రమాలను నిర్వహించి చెప్తూ ఉన్నా ఒకరు కూడా హెల్మెట్ ధరించటం లేదని వాహనదారుల మీద మండిపడ్డారు మనం వెళ్ళల్సిన దారిలో మనం వెళు తూ ఉన్న అనుకోని ప్రమాదం ఏదన్న జరిగినప్పుడు ప్రాణాలు పోయే అవకాశాలు ఉంటాయని. అలా ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు మన ప్రాణాలను కాపాడేది హెల్మెట్ మాత్రమే అని. అలాంటి హెల్మెట్ ధరించే విషయంలో ప్రజలు ఇంత నిర్లక్ష్య వహించటం బాగాలేదని అన్నారు ఇకనుంచి హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే ప్రతి ఒక్కరి వాహనం సీజ్ చేయాల్సిన అవసరం ఉంటుందని. అలా జరగకుండా ఉండాలి అంటే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని. వాహనదారులను మందలించారు.

## నిబంధనలకు విరుద్ధంగా తొలగించారు ఉపాధి కల్పించండి..

**చీరాల, పెన్ పవర్, మార్చ్ 24**

చీరాల మున్సిపాలిటీలో వివిధ విభాగాలలో పనిచేసే ఉద్యోగులను నిబంధనలకు విరుద్ధంగా చీరాల మునిసిపల్ కమిషనర్ తొలగించారని తిరిగి ఉద్యోగం కల్పించి ఉపాధి కల్పించాలని చీరాల మునిసిపల్ ఆప్కాస్ ఉద్యోగులు జిల్లా జాయింట్ కలెక్టర్ ను కోరారు.సోమవారం చీరాల మున్సిపాలిటీలో పని చేసే ఆప్కాస్ ఉద్యోగులను నిబంధనలకు విరుద్ధంగా తొలగించారని తిరిగి మరల అందరినీ విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ కు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు..ఈ సందర్భంగా మున్సిపల్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు మాట్లాడుతూ చీరాల మున్సిపాలిటీలో అప్కస్ లో ఉన్న ఉద్యోగులను నిబంధనలకు విరుద్ధంగా తొలగించారని అదేమిటని చీరాల మున్సిపల్ కమిషనర్ ని అడిగితే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తొలగించామని చెబుతున్నారన్నారు, అలానే విధులకు హాజరవుతున్నప్పటికీ జీతాలు పెట్టకుండా మున్సిపల్ కమిషనర్ ఇబ్బంది పెడుతున్నారని వారు తెలిపారు. అలానే మున్సిపల్ కమిషనర్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎక్కడెక్కడ విధులు నిర్వహిస్తున్నారు నోటీస్ ద్వారా సమాచారం అడిగితే ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తులు రాతపూర్వకంగా ఇచ్చిన సమాధానాలను చింపి చెత్తబుట్టలో వేస్తున్నట్లు గా తెలిపారు.అప్కస్ నిబంధనలకు విరుద్ధంగా తొలగించిన తమను తిరిగి విధుల్లోకి తీసుకొని ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్కాస్ ఉద్యోగులు దాసరి మణికంఠ, కే విజయలక్ష్మి, జ్యోతుల డేవిడ్, జాన్ సన్ మరియు తదితరులు ఉన్నారు.



### గత ప్రభుత్వం అపరిష్కృతంగా వదిలేసిన

# తాగునీటి సమస్యను కూటమిప్రభుత్వం పరిష్కరించింది

### చిలకలూరిపేట వాసులకు తాగునీరు అందించేందుకు రూ.40లక్షల వ్యయంతో

### 100 హెచ్.పీ సామర్థ్యమున్న రెండు మోటార్లు ప్రారంభించాం : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 24:**

చిలకలూరిపేట:గత ప్రభుత్వంలో అమృత్ పథకం కింద ఆర్భాటంగా ప్రారంభించిన తాగునీటి పైపులైన్ల పనులు పట్టణ వ్యాప్తంగా ఎక్కడివక్కడే నిలిచిపోయాయని, కూటమిప్రభుత్వం వచ్చాక, అసంపూర్తి పనులన్నీ పూర్తిచేసి, ప్రతి ఇంటికీ రక్షిత తాగునీరు అందేలా చర్యలు చేపట్టామని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. చిలకలూరిపేట ప్రజల తాగునీటి అవసరాలు తీర్చే వాటర్ స్టోరేజ్ ట్యాంకును పరిశీలించి, నీటి సరఫరాకోసం రూ.40లక్షలతో కొత్తగా కొనుగోలుచేసిన రెండు మోటార్లను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడటమే కూటమిప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని, రోడ్లు.. డ్రైనేజ్ ల నిర్మాణపనులు కూడా చాలావరకు పూర్తయ్యాయని మాజీమంత్రి చెప్పారు. మున్సిపల్ కమిషనర్ సహా, అధికారుల సమిష్టి కృషితోనే అనుకున్న విధంగా పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. చిలకలూరిపేట పట్టణాభివృద్ధికోసం మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ చొరవతో రూ.4కోట్లు మంజూరయ్యాయని, కూటమిప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి ఇచ్చే ప్రాధాన్యతకు అదే నిదర్శనమని పుల్లారావు చెప్పారు. పనిచేసే ప్రభుత్వం ఉంటే ప్రజలు ఎంతో సంతోషంగా ఉంటారన్నారు. మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిలర్స్ అభిప్రాయం ప్రకారం త్వరలోనే పట్టణంలో ప్రజలు కోరిన విధంగా వివిధ అభివృద్ధి పనుల్ని ప్రారంభిస్తామని ప్రత్తిపాటి చెప్పారు. రోడ్లు, డ్రైనేజ్ ల నిర్మాణం, తాగునీరు.. వీధిదీపాల ఏర్పాటు వంటి ప్రాథమిక అవసరాలపై ప్రజల్లో అసంతృప్తికి చోటు లేకుండా చర్యలు తీసకుంటున్నా మన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికార యంత్రాంగం తగిన చర్యలు చేపట్టాలని ప్రత్తిపాటి ఆదేశించారు. ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నా వేళల్లో బయటకు రావొద్దని మాజీమంత్రి సూచించారు. చిలకలూరిపేట సమ్మర్ స్టోరేజ్ వాటర్ ట్యాంక్ లో ప్రస్తుతానికి తాగునీరు సమృద్ధిగా ఉందని, గతంలో ఎన్నడూ లేని స్థాయిలో నీరుందని పుల్లారావు చెప్పారు. ఈ వేసవిలో మంచినీటి కొరత లేకుండా కూటమిప్రభుత్వం ముందుజాగ్రత్తగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. తాగునీటి సరఫరా కోసం రూ.40లక్షల విలువైన 100 హెచ్.పీ సామర్థ్యం గల రెండు మోటార్లను కొత్తగా ప్రారంభించామన్నారు. పట్టణవాసులకు ఎక్కడా తాగునీటి సమస్యలేకుండా యాక్షన్ ప్లాన్ తో పనిచేస్తున్నామన్నారు.

తాగునీటి సరఫరాను బట్టే గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసం ప్రజలకు అర్థమవుతుందన్నారు. భవిష్యత్ లో రోజూ నీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామని, ఆ దిశగా ఇప్పటినుంచే పనులు ప్రారంభిస్తామని ప్రత్తిపాటి తెలిపారు. పట్టణవాసులకు నిత్యం తాగునీరు అందించే పనులు రెండేళ్లలో పూర్తయ్యేలా అధికారులు పనిచేస్తున్నారని, 2058వరకు రోజూ తాగునీటిసరఫరా జరుగుతుందని పుల్లారావు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, డిఈ రహీం, జనసేన ఇన్చార్జి తోట రాజా రమేష్, వైస్ చైర్మన్ గోల్డ్ శ్రీను, టీడీపీ నాయకులు షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, కౌన్సిలర్ లు, మున్సిపల్ అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### బాపట్ల మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా కొనుగోలు చేసిన జెసిబి క్రేన్, ట్రాక్టర్లను ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ.





పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 24:

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ బాపట్ల మున్సిపాలిటీ దోమల రహిత మున్సిపాలిటీగా తయారు చేయాలి. మంచి మున్సిపాలిటీ తయారు చేసే విధంగా ముందుకు వెళ్తా ఉన్నాం. ప్లాస్టిక్ రహిత బాపట్ల ను తయారు చేసుకోవడానికి ఎంతో కఠినంగా వ్యవహరిస్తున్నాం. ప్లాస్టిక్ వ్యాపారం చేసే వ్యాపారస్తుల మీద ఊక్కు పాదం మోపుతున్నాం. ఒక బ్యూటీ బాపట్ల ఒక దోమల రహిత బాపట్ల ఒక ఆహ్లాదకరమైన బాపట్లను తయారు చేసుకోవడానికి ముందుకు వెళ్తా ఉన్నాం. రాబోయే రోజుల్లో ఒక మంచి బాపట్ల తయారు చేయాలని ఒక దృఢమైన సంకల్పంతో అధికారులు పనిచేస్తా ఉన్నారు. పారిశుద్ధ కార్మికులకు పేరుపేరునా నా ధన్యవాదాలు. ప్రజల శ్రేయస్సే మన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు గొలపల శీను,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

